

పోషకాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-ఉలవపాడు: ఉలవపాడు స్త్రీ శిశు సంక్షేమ ప్రాజెక్ట్ వీరేపల్లి సూపర్‌వైజర్ విజయలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం పోషకాహారం మహోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎ ప్రాజెక్ట్ సిడిపిఒ విజయ కుమారి పాల్గొని మాట్లాడారు. తల్లీ పిల్లలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని ఎలా తయారు చేయాలో వివరించారు. కార్యక్రమంలో చాగోల్లు మహిళ సంరక్షణ కార్యదర్శి మాధవి, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీలు, కార్యకర్తలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి సాధన కోసం..

2 నుంచి సిపిఎం పాదయాత్రలు..!

ప్రజా సమస్యలపై నిరంతం పోరాటం సాగిస్తోన్న సిపిఎం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం మరోసారి పోరు యాత్రకు శ్రీకారం చుట్టింది. ఎన్నో ఏళ్ల నుంచి జిల్లా అభివృద్ధి కోసం సిపిఎం నిరంతరాయంగా పోరాటాలు సాగిస్తుంది. అక్టోబర్ 2 నుంచి 13 వరకు జిల్లా వ్యాపితంగా పాద యాత్ర నిర్వహించనుంది. మూడు చోట్ల నుంచి సాగే ఈ యాత్ర 13న నెల్లూరులో ముగుస్తోంది. నగరంలోని నర్తకి సెంటర్‌లో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయ నున్నారు. ఈ పాదయాత్రకోసం సిపిఎం శ్రేణులు సిద్ధమవు తున్నాయి..ప్రజలను చైతన్యవంతం చేయడం తోపాటు, జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వాలను ప్రశ్నించ నున్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు (ఫైల్ ఫోటో)

◆మూడు చోట్ల నుంచి ప్రారంభం
◆13న నెల్లూరులో భారీ బహిరంగ సభ

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి

సిపిఎం ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తుంది. ఇప్పటికే అనేక రకాల ఉద్యమాలు చేపట్టింది. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్నుల పెంపు, టిడ్కో ఇళ్ల పంపిణీ, జగనన్న ఇళ్ల నిర్మాణంతోపాటు అనేక ప్రజా సమస్యలపై నిరంతరాయంగా పోరాటం సాగిస్తుంది. ఎన్నో ఏళ్ల నుంచి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరు సాగిస్తుంది. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం కోసం భారీ మానవహారం నిర్వహించింది. పరిశ్రమల ఏర్పాటుతోపాటు, జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి వ్యవసాయాధారిత కూలీ రేట్లు పెంపు, రైతులకు గిట్టుబాటు ధరలు, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, పారిశ్రామిక అభివృద్ధి సాధించాలని, ఎన్నో ఏళ్ల నుంచి పోరాటాలు సాగించింది. ప్రస్తుతం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం మరోసారి పోరుబాట పట్టింది. అక్టోబర్ 2 నుంచి 13 వరకు జిల్లా వ్యాపితంగా పాదయాత్రలు నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల ద్వారా ఈ యాత్ర సాగనుంది. మూడు చోట్ల నుంచి ప్రారంభం కానున్నాయి. 13వ తేదీ మూడు యాత్రలు నెల్లూరు సెంటర్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. యాత్రను విజయవంతం చేయడానికి సిపిఎం ప్రజా సంఘాలు సిద్ధమవుతున్నాయి. ప్రజానాట్యమండలి కళాకారులు కళారూపాలతో యాత్రలో పాల్గొననున్నాయి. ఈపార్టీ రాష్ట్ర నేతలతోపాటు, జిల్లా నేతలు ఈ యాత్రలో పాల్గొననున్నారు.

2 నుంచి13వ తేదీ వరకు యాత్రలు

జిల్లా సమగ్రాభివృద్ధి సాధన కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడు పాదయాత్రలు నిర్వహించనున్నారు. 2వ తేదీ గుడ్లూరు మండలం, రామాయపట్నం పోర్టు సందర్శించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ రావు యాత్ర ప్రారంభిస్తారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఈ యాత్రకు నాయకత్వం వహిస్తారు. 3వ తేదీ ఉదయం సీతారామపురం మండలం, బసినేనిపల్లి వద్ద సిపిఎం రాష్ట్ర కారదర్శి వి.శ్రీనివాసరావు యాత్రను ప్రారంభిస్తారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ నాయకత్వం వహిస్తారు. 6వ తేదీ ఉదయం పొదలకూరు మండలం, విరువూరు గ్రామంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గఫూర్ యాత్రను ప్రారంభిస్తారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు నాయకత్వం వహిస్తారు. 13వ తేదీ సాయంత్రం 5గంటలకు నర్తకి సెంటర్‌లో జరిగే భారీ బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర నేతలు హాజరుకానున్నారు. ప్రజాతంత్ర వాదులు, ప్రజలు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని ఆపార్టీ నేతలు కోరుతున్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఇంటూరి

చంద్రబాబుకు అండగా నిలుద్దాం

ప్రజాశక్తి-కందుకూరు: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, స్కిల్ డెవలప్మెంట్ లోని వాస్తవ అంశాలను పట్టణంలోని పలువురు వ్యాపారులకు ఇంటూరి నాగేశ్వరరావు వివరించారు. పార్టీ పిలుపుమేరకు బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగేశ్వరరావుతో పాటు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని కోటేశ్వరరావు ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా, వెంకటనారాయణ బజార్ వరకు వ్యాపారులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో చంద్రబాబు అవినీతికి పాల్పడినట్లు, వైసిపి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఆధారం కూడా చూపలేకపోయిందన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబును జైలుకు పంపారని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా జరిగిన మేలుకు సంబంధించిన వాస్తవాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. తాము నెలలపాటు ట్రైనింగ్ తీసుకుని, ఉద్యోగాలు పొందినట్లు స్వయంగా విద్యార్థులే చెబుతున్నా, ప్రభుత్వం చెవికెక్కడం లేదన్నారు. కందుకూరు ప్రాంతంలోనే మూడు వేల మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించు కున్నారని తెలిపారు. దివి శివరాం మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వ్యాపారులను కూడా తీవ్రంగా వేధిస్తోందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, వడ్డెల్ల రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-కందుకూరు: వలేటివారిపాలెం మండలంలోని శ్రీ మాలాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగింది. లెక్కింపులో రూ.63,91,705 వచ్చినట్లు మాలకొండ ఆలయ ఇఒ కెబి శ్రీనివాసరావు తెలియజేశారు.

నారాయణలో "వరల్డ్ హార్ట్ డే"

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని నారాయణ హాస్పిటల్లో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం, ప్రత్యేక హార్ట్ చెకప్ ప్యాకేజిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎంఅండ్‌హెచ్‌ఓ పెంచలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, కేన్సర్ ఈ ఐదు రకాల అనారోగ్య సమస్యలతో అధిక సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ మరణాలను జయించాలంటే ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక లేదా వ్యాయామం చేయడం అవసరమన్నారు.పొగాకు వాటి ఉత్పత్తుల జోలికి వెళ్లకూడదన్నారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు గుండె వైద్యులు నిరంతర సేవలతో మంది ప్రాణాలను కాపాడతారని, వారి సేవలకు గుర్తుగా ఈ వరల్డ్ హార్ట్ డే జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.నారాయణ హాస్పిటల్ గుండె వైద్యులు డాక్టర్ ఎస్. రామ్ కుమార్, డాక్టర్ కె. తిలక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గుండె ఆరోగ్యానికి కొంత సమయం కేటాయించాలని, తెలిపారు. కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. హరీష్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ శంకర్, సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ బి. ఆర్. ద్వారకానాథ్, ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణలో మాట్లాడుతున్న డాక్టర్లు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

మెడికవర్‌లో

నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో శుక్రవారం ప్రపంచ గుండె దినోత్సవ వేడుకలు నిర్వహించారు. హాస్పిటల్ వైస్ - ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయ అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. మెడికవర్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆకస్మిక కార్డియాక్ డెత్ కారణంగా భారత దేశంలో ప్రతి ఏడాది సుమారు 6 లక్షల మంది మరణిస్తున్నారని, వీరిలో ఎక్కువ మంది 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారే కావడం ఆందోళన కలిగించే విషయం అని అన్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా గుండె సంబంధిత సమస్యలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని చెప్పారు. గుండె పోటు కారణంగా సంభవించే మరణాలను తగ్గించడానికి ఈ కార్యక్రమం లక్ష్యంగా తమ వైద్యశాలలో సేవలందిస్తున్నామన్నారు. ఆకస్మిక గుండె మరణాలకు ప్రజలు కోల్పోకుండా సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడేందుకు దేశ వ్యాప్తంగా 30వేల మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ కు గురైన రోగి బతికే అవకాశం 10 శాతం లోపే ఉంటుందని, వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా ఆ శాతాన్ని 70శ పెంచవచ్చునని పేర్కొన్నారు. విద్యా సంస్థల్లోని విద్యార్థులు, రెసిడెన్షియల్ సొసైటీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు స్టేషన్లు తదితర ప్రాంతాల్లోని వారికి సిపిఆర్ ఎలా చేయాలో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ సంవత్సరం మొత్తం ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలకు మెడికవర్ హాస్పిటల్ లో అనుభవజ్ఞులైన వైద్యులతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం హాస్పిటల్ సిబ్బందికి ఎమర్జెన్సీ విభాగ అధిపతి డాక్టర్ కృష్ణ చైతన్య గుండెపోటు వచ్చినపుడు రోగికి ఎలా సిపిఆర్ చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ విభాగం వైద్య బందం డాక్టర్లు బాలకృష్ణ, రాం ప్రసాద్, జయరాం, లోకేశ్వర్ రావు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్, హెచ్‌ఓడి ఎస్, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

గుండె వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: 'ప్రపంచ హృదయ దినోత్సవం' సందర్భాన్ని పురస్కరించు కొని కిమ్స్ వైద్యశాల యాజమాన్యం, డాక్టర్లు, సిబ్బంది హార్ట్ అవేర్నెస్ వాక్ (3కె వాక్) కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం గాంధీబొమ్మ సెంటర్ నుంచి కిమ్స్ వైద్యశాల వరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం. పెం చలయ్య హాజరై తన విలువైన సం దేశాన్ని అందజేశారు. అనంతరం ఈ 3కె వాక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభి ంచారు. కార్యక్రమంలో కార్పోరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ పాల్గొని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. గిరి నాయుడు, ఛీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి.ఎస్. శ్రీనివాస రాజు, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ డి.సాహెబ్ పీర్ , డాక్టర్లు హెచ్.నాగరాజరావు, ఎ.వి. రెడ్డి, డాక్టర్ జె. రంగారావు , పి.జగదీష్ , ఎస్. శ్రీనివాసులు, బి. మస్తాన్ వల్లీ, సి. శ్రీనివాసులు రెడ్డి, పి. నరేష్ కుమార్, ఎన్. జానకిరామ్ , సి. కృష్ణమోహన్ , కిమ్స్ కుమార్ , బొల్లినేని నర్సింగ్ కాలేజి స్టూడెంట్స్, కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది షుమారు 400 మంది పాల్గొని గుండె వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని విజయవంతం చేశారు.

నోరు అదుపులో పెట్టుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు: చంద్రబాబు నాయుడుపై, వైసీపీ ఎంఎల్‌సి తుమాటి మాధవరావు చేసిన వ్యాఖ్యలపై నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఘాటుగా స్పందించారు.కందుకూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు ని విమర్శించే హక్కు తూమాటికి లేదన్నారు. ముందు నీ స్థాయి గురించి తెలుసుకో. ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకోవద్దన్నారు. గత ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా లక్షల మంది ఉపాధి పొందారు. మన ప్రాంతంలో ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో 4 వేల మంది శిక్షణ పొందితే, 85 శాతం మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ట్రైనింగ్ సెంటర్ కు వెళదాం రా.... సాక్షాలన్నీ దగ్గరుండి చూపిస్తామన్నారు. కందుకూరును అన్యాయంగా నెల్లూరు జిల్లాలో కలిపినప్పుడు నువ్వు, మీ ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోలేదన్నారు. అసెంబ్లీలో జీరో అవర్ లో మాట్లాడి చేతులు దులుపుకుంటే సరిపోయిందా ? మీరు చేసిన మోసాన్ని రెండు లక్షల మంది ప్రజలు మరిచిపోయారని అనుకుంటున్నారా ? రామాయపట్నం పోర్టు భూసేకరణ విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగినప్పుడు నువ్వు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహంలు ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధు, షేక్ రఫీ, గోచిపాతల మోషే, కూనం నరేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి

అభివృద్ధి, సంక్షేమ పథకాలే చంద్రబాబుకు రక్ష

ప్రజాశక్తి-కందుకూరు: తాను చేస్తున్న అవినీతి, దుర్మార్గాల గురించి ప్రజలు నిలదీస్తారన్న భయంతో వారి దృష్టిని మరల్చేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 17వ రోజుకు చేరాయి. పట్టణంతో పాటు అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, జినిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీ నరసింహం, గోచిపాతల మోషే, నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాయపాటి శ్రీనివాసరావు, రెబ్బవరపు మాల్యాద్రి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బీమా నగదు వేగవంతం

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న కార్యకర్తలు గృహ సారథులు వాలంటీర్లు సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారని, జెసిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ తెలిపారు. స్థానిక సచివాలయం నల్లమల్లి వారి తోట, సంతోష నగర్ సచివాలయంలో జరిగిన గృహ సారథులు భీమా నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాట్లాడారు. బీమా కల్పించడం ద్వారా పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా జగనన్న కల్పించా రన్నారు. గృహ సారథులతో సహా వాలంటీర్లు కుటుంబ సభ్యులకు బీమా కల్పించార న్నారు.. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు కందు కూరి శ్రీనివాస దీక్షితులు,కందగడ్డ. వెంకటేశ్వర్లు గృహ సారథులు బుడంగుంట్ల దేవదాసు, ఉప్పుగుండూరి విజయ లక్ష్మి ,సుకుమార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని ప్రభుత్వం పాఠశాలల్లో శుక్రవారం అమత కలశ యాత్రలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యంలో అమత కలశ యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు జరిగాయాని తెలిపారు. భారత దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎంతోమంది అమరవీరులను స్మరించుకుంటూ చేపట్టే ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో విద్యార్థి దశ నుండే దేశభక్తి క్రమశిక్షణ, పెంపొందించబడతాయని అహ్మద్ బాషా తెలిపారు. అనంతరం విద్యార్థుల చేత "పంచ ప్రాణ ప్రతిజ్ఞ" చేయించారు. విద్యార్థులు దేశ నాయకుల చిత్రపటాలతో నా భూమి– నా దేశం, మేరా భారత్ మహాన్, మాతరం.. మాతరం.. వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ వి.గిరిజ, పాఠశాల ఉపాధ్యాయులు ఎం మురళి, కె.హిప్సీ విద్యుల్లత, బి. కష్ణవేణి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతికి మించి పొగాకు సాగు చేయొద్దు

ప్రజాశక్తి-కందుకూరు: వలేటివారిపాలెం మండలం, నలదలపుర్ గ్రామం,కందుకూరు 27 వేలం కేంద్రం ఆవరణలో పొగాకు పంట నియంత్రణపై శుక్రవారం అవగాహన సదస్సులు జరిగాయి. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి కె రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2023–24 పంట కాలానికి పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు సాగు చేయాలని అధికంగా పొగాకు పండించడంతో డిమాండ్ తగ్గి సరైన ధరలు అందక నష్టాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పొగాకు బోర్డు అనుమతి లేకుండా కొత్త బ్యారన్ లు కట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోయిన సంవత్సరం మార్కెట్ ను దష్టిలో ఉంచుకుని అధిక ధరలకు బారెన్ , పొలాలు లీజుకు తీసుకోవద్దని తెలిపారు. పొగాకు సాగు ఖర్చు తగ్గించు కోవాలని కోరారు. . అంతే కాకుండా తక్కువ పొలంలో ఎక్కువ దిగుబడి సాధించాలని తెలిపారు.పొగాకు తో పాటుగా మిర్చి, శనగ, పత్తి వంటి ఇతర పంటలు కూడా సాగు చేయాలని కోరారు. పచ్చిరొట్ట ఎరువులను దుక్కిలో కలియ దున్నాలని తెలిపారు దీనివలన నేల సారవంతం అవుతుందన్నారు. 2023–24 పంట కాలానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగు తున్నందున రైతులు అందరూ తమ బారన్ లను రెన్యువల్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ ప్రవీణ్ బాబు, సునీల్, రవి బోర్డు సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక విగ్రహ నిమజ్జనం

ప్రజాశక్తి-గుడ్లూరు: పట్టణంలోని జండా చెట్టు దగ్గర ఏర్పాటుచేసిన వినాయక మండపం నుంచి వినాయక విగ్రహాన్ని గ్రామంలో ప్రధాన వీధుల్లో ఊరేగించుకుంటూ పోయి రామాయపట్నం దగ్గర సముద్రంలో నిమజ్జన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం బీసీ కాలనీకి చెందిన యువకులు మహిళలు నిమజ్జనంలో పాల్గొన్నారు. స్థానిక బస్టాండు సెంటర్ దగ్గర ఉన్న రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర నిర్వాహకులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-గుడ్లూరు: మండలంలోని బసిరెడ్డి పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలని కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక శుక్రవారం సందర్శించారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే మెడికల్ క్యాంపు విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ శోభిక వైద్య చేసే సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఉదయం నుంచే నిర్వహించే మెడికల్ క్యాంపులో విద్యార్థులు అందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు. తోటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మహా కరుణ శాఖాహార ర్యాలీ

ప్రజాశక్తి–కందుకూరు: పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం శైలజ ఇంటి వద్ద నుండి కోవూరు రోడ్ , ఎల్ఐసి ఆఫీస్ మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు వరకు శాఖాహార ర్యాలీ జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎంసి ఛానల్ డైరెక్టర్ సిద్దా నాగేశ్వరరావు దంపతులు వారి అమ్మాయి శాంతి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శాకాహార విశిష్టత గురించి తెలియజేశారు.

అమృత కలశయాత్ర

ప్రజాశక్తి-ఉలవపాడు

:మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మేరా మిట్టి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీలో పాఠశాల విద్యార్థులచే పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. గ్రామంలో అమత కలశ యాత్ర ర్యాలీని దేశ సమైక్యతను పెంపొందించే నినాదాలతో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శ్రీ బొడ్డు శ్రీధర్ రెడ్డి కమిటీ సభ్యులు, సిఆర్‌పి ఎం.కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం..

ప్రజాశక్తి - కందుకూరు.: మహిళలు, చిన్నారులు ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా పూర్తి ఆరోగ్యంగా జీవిస్తారని వలేటివారి పాలెం–2 సెక్టార్ సూపర్ వైజర్ సునీత పేర్కొన్నారు. శుక్రవారం వలేటివారిపాలెం మండలం, కొండసముద్రం గ్రామంలో సిడిపిఒ శర్మిష్ట ఆదేశాలతో సూపర్ వైజర్ సునీత ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తయారీ పై మహిళలకు అవగాహన కల్పించారు. ఆహారంలో చిరుధాన్యాలు, తణధాన్యాలు తీసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు, నాగేంద్ర, శిరోమణి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ

మండపానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా అలివేటి మండపానికి శుక్రవారం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రాతి కట్టడంతో నిర్మించాలని లేక శ్లాబ్ వేయాలనే విషయంపై కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆలయ నిర్మాణానికి ఇప్పటికే భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దివి లింగయ్య నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, ఆవులు మాధవరావు, ఎం వి మురళీమోహన్, కే మాలకొండయ్య ,తలపనేని వెంకటేశ్వర్లు, సూరం వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అక్టోబరు 2 నుంచి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం పాదయాత్రలు

ప్రజాశక్తి-నెల్లూరు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

అక్టోబరు 2నుంచి13వ తేదీ వరకు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో పాద యాత్రలు నిర్వహిస్తు న్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం బాలాజీనగంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు, ప్రాజెక్టులు తీసుకోస్తామని హామీలు చేశారని, ఆ హామీ లు నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. అదే విధంగా జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించినప్పటికీ వాటిని పూర్తి చేయలేకపోయిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా సమగ్రాభివృద్ధి కోసం , జిల్లాకు ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేసి చైతన్య పరిచేందుకు అక్టోబరు 2వ తేదీ నుంచి మూడు బృందాలు మూడు ప్రాంతాల నుంచి పాదయాత్రలు ప్రారంభిస్తున్నాయన్నారు. మొదటి బృందం రామాయపట్నం, రెండవ బృందం అక్టోబరు 3వ తేదిన ఉదయగిరి నుంచి, మూడవ బృందం అక్టోబరు 6వ తేదిన పొదలకూరు నుంచి పాదయాత్రలు ప్రారంభిస్తా యన్నారు. రామాయపట్నం పోర్టును కేంద్ర ప్రభుత్వం స్వాదీనం చేసుకొని అభివృద్ధి చేస్తామన్నారని, ఇప్పటి వరకు అది జరగలేదన్నారు. అక్కడ భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2013 చట్టాన్ని అనుసరించి నష్ట పరిహారం అందజేయాలన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలన్నారు.రాళ్లపాడు ప్రాజెక్టుకు సంబంధించిన ఉత్తర కాలువ పనులు నేటికి పూర్తి కాలేదన్నారు.ఈ కాలువ పనులు పూర్తయితే సాగునీరు, తాగునీటి ఇబ్బందులను అధిగమించొచ్చన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అనేకం ఉన్నాయన్నారు. బిట్రగుంట ప్రాంతంలోని లోకో షెడ్ నిర్మాణం చేయాలని గతంలో అనుకున్నప్పటికీ ఆ పనులు నేటికి ప్రారంభానికి నోచుకోలేదన్నారు.ఈ షెడ్ నిర్మాణం పూర్తయితే జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. నగరంలోని మెడికవర్ వైద్యశాల ప్రాంతంలో రోడ్డుప్రమాదాల నివారణకు బ్రిడ్జి నిర్మాణం ఎంతో అవసరమైతే దానిని ఈ పాలకులు పట్టించుకోలే దన్నారు. సోమశిల హై లెవల్ కెనాల్,మెట్టప్రాంతంలో ఉన్నవారికి ఉపాధి అవకాశం కల్పించేందుకు ఆత్మకూరు సమీపంలో స్థల సేకరణ చేసినప్పటికీ ఎటువంటి నిర్మాణాలు నేటికి ప్రారంభం కాలేదన్నారు. విమానయశ్రయా నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినప్పటికీ దాని నిర్మాణ పనులు ఆరంభం కాలేదన్నారు. రామాయపట్నం పోర్టు ప్రాంతంలో ప్రారంభమయ్యే పాదయాత్రలను సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, ఉదయగిరి ప్రాంతంలో పాద యాత్రలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, పొదలకూరులో ప్రారంభమైయ్యే పాదయాత్రలను సిపిఎం నాయకులు గఫూర్ ప్రారంభిస్తారన్నారు.ఈ పాదయాత్రల్లో రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందన్నారు. చివరగా అక్టోబరు 13వ తేదిన మూడు పాదయాత్రలు నగరంలో కలిసి నర్తకి సెంటర్‌లో భారీ స్థాయిలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు,గోగుల శ్రీనివాసులు, కట్టారి అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతలపై కాకాణి ఆగ్రహం

ప్రజాశక్తి-వెంకటాచలం: విక్రమ సింహపురి యూనివర్సిటీలో సీమెన్స్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అంటూ ఫేక్ ప్రచారం పై టిడిపి నేతల పై మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌తో పాటు వైసీపీ హయాంలో నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ నూతన భవనాన్ని శుక్రవారం పరిశీలించి, మంత్రి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయలేద న్నారు. జీవోలతో సహా అన్ని ఆధారాలను మీడియాకు చూపుతూ.. టిడిపివి చిల్లర రాజకీయాలని దుయ్య బట్టారు.స్కిల్ డెవలప్మెంట్ పథకంలో కుంభకోణం జరిగిందని సి.ఐ.డి. గుర్తించిందన్నారు.ఇక్కడికి వచ్చి టిడిపి నేతలు తాము స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశామని హడావుడి చేశారు.స్కిల్ కుంభకోణంలో సీమెన్స్ పేరిట ఆడిన డ్రామాలో అప్పట్లో నెల్లూరు జిల్లాలో కేవలం రెండు కళాశాలలలో మాత్రమే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. చంద్రబాబు హయాంలో విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఏర్పాటు చేశామని టిడిపి నేతలు అబద్ధాలు చెప్పారన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య, మండల కన్వీనర్ కొనేదెన మోహన్ నాయుడు, మనుబోలు మాజీ జెడ్‌పిటిసి భాస్కర్ గౌడ్, సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల వైసిపి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు



గ్రావెల్ దోపిడీదారులను అరెస్టుచేయాలి

ప్రజాశక్తి-కావలి : యథేచ్ఛగా గ్రావెల్ దోచుకుంటున్న వారిపై పీడీ యాక్ట్ పెట్టి అరెస్టు చేయాలని, వందల ఎకరాల భూములను కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి, కొంతమందితో కలిసి శుక్రవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో జరిగిన" జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో జెసికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి డివిజన్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములను సర్వనాశనం చేస్తున్న గ్రావెల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకొని వందల ఎకరాల భూములను పేదలకు దక్కాల్సిన భూములు గ్రావెల్ మాఫియా వారు ప్రభుత్వ కనుసన్నల్లో కోట్ల రూపాయలు గడిస్తున్నారన్నారు. ఆ భూములు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని తెలియజేశారు. సమగ్ర విచారణ జరిపించి వారి ఆగడాలను అరికట్టి, వారికి ఇచ్చే కోట్ల రూపాయల రాయితీలు వసూలు చేయాలన్నారు. జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మి నర్సు, మోహన్‌రావు, చౌటూరి వెంకట రత్నం, తదితరులున్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : మూమెంట్ ఇండియా సూచనల మేరకు శుక్రవారం "ప్రియదర్శిని మహిళా మండలి" అధ్యక్షురాలు షేక్.ఖాదర్‌బీ ఆధ్వర్యంలో కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం, (కెజిబివి) ముసునూరులో "మానవ అక్రమ రవాణా"పై విద్యార్థినులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా జరుగుతున్న విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, బాలికలు మొదటి ప్రయారిటీ, నైతిక విలువలు, బాల్య వివాహాలు, విద్య ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. తదుపరి మానవ అక్రమ రవాణాకు సంబంధించిన, ఫ్ల కార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డి.మంజులదేవి, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, స్వచ్ఛంద సంస్థల, నిర్వాహకులు రాయపాటి దిలీప్ కుమార్, జమీర్, ప్రసాదరావు, సురేంద్ర, బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి రూరల్ : సంయుక్త సేవాసంస్థ సభ్యులైన కె శ్రీనివాస రావు - ఎన్‌సి లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ జ్ఞాపకార్థంగా శుక్రవారం సంస్థ ద్వారా మండల పరిధిలోని సర్వాయిపాలెం గిరిజన కాలనీలో నిరుపేదలకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కె. శ్రీనివాస రావు - ఎనో లలిత దంపతులు వారి కుమారుడు జై సాయిరాం భావన్ జ్ఞాపకార్థంగా ప్రతినెలా నిరుపేదలకు ఆకలి తీర్చడం విశేషమని తెలిపారు. వీరు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా నిరుపేదలకు ఆకలి తీర్చిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సంయుక్త సేవా సంస్థ వలంటీర్ ముప్పల దుర్గారావు, తదితరులున్నారు.

'నా భూమి - నా దేశం'

ప్రజాశక్తి-కావలి రూరల్ : విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ ఆదేశాల ప్రకారం శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా అమృత కలశ యాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. ఎంఇఒలు బి.గోవిందయ్య, సిహెచ్ వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయులు రత్నం, భారతి, రవీంద్ర, సిఆర్‌ఎంటిఎస్ రామారావు, హేమమాలిని, శ్రీలత, జాన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజు భార్గవి, తదితరులున్నారు.

లింగం మాల్యాద్రికి మాలేపాటి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : ముసునూరు టిడిపి నాయకులు లింగం మాల్యాద్రి తండ్రి మొదటి సంవత్సరీకం కార్యక్రమానికి శుక్రవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు హాజరై, వారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగూరి చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి, రాష్ట్ర పార్టీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్ కుమార్, పట్టణ యువత అధ్యక్షులు కావేటి శివ, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు మంచాల ప్రసాద్, పెంచలయ్య, కమ్మిశెట్టి రమణయ్య, హరీష్, మహేంద్ర తదితరులున్నారు.

ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

ప్రజాశక్తి-బిట్రగుంట : శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి దాతల సహకారం ఉందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు దర్శించుకోగా ఆలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు, వేదగిరి నరసింహ చార్యులు, కళ్యాణ్ స్వాములు, ప్రసన్న స్వాములు ఆయనను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి, కార్యనిర్వాహక అధికారి అరవ రాధాకృష్ణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు మాల్యాద్రి, సిబ్బంది రాజమౌళి, ప్రభాకర్, హేమంత్, సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

చిన్నపిల్లలకు ప్రత్యేక ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి-అల్లూరు : రాజారామ్ రెడ్డి కాలనీలో పుట్టిన పిల్లవాడి నుండి ఐదు సంవత్సరాలు వయస్సులోపు పిల్లలకు శనివారం ఆధార్ తీయనున్నట్లు సిఎస్‌సి జిల్లా మేనేజర్ కళ్యాణ్, సురేష్ తెలియజేశారు. ఆధార్ తీసుకొనేందుకు అవసరమైన డాక్యుమెంట్లు పిల్లల బర్త్ సర్టిఫికెట్, తల్లిదండ్రుల్లో ఒకరి ఆధార్ కార్డు ఆధార్‌కు మొబైలు నెంబర్ లింక్ అయిన వారికి అక్కడికక్కడే ఆధార్ తీస్తామని తెలియజేశారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని 20వ వార్డు ఎరుకులసాని నగర్‌లో డ్రెయినేజీ కాలువల నిర్మాణాలకు రూ.4.75లక్షలతో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వార్డ్ ఇన్‌ఛార్జి నందవరం ప్రసాద్, వైసిపి నాయకులు ప్రతాప్, మరియమ్మ, వరప్రసాద్, తదితరులున్నారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు : ఎమ్‌వి ఆడిట్ జిల్లా రిజిస్టర్ హరివర్మ శుక్రవారం ఆడిట్ నిర్వహణలో భాగంగా శుక్రవారం సబ్‌రిజిస్టర్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఆడిట్‌కు సంబంధించిన వివిధ అంశాలను సబ్ రిజిస్టర్ వారితో చర్చించి వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. రిజిస్ట్రేషన్‌కి వచ్చిన వారికి మంచినీరు, కూర్చోడానికి బల్లలు, పరుగు ఏర్పాటు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు.

స్వామినాథన్‌కు నివాళులు

ప్రజాశక్తి-కోవూరు : స్థానిక వైకెఆర్‌కె గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో వ్యవసాయ రంగంలో డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ చేసిన కృషిని స్మరించుకుంటూ శుక్రవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.పి.లక్ష్మీ ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంప్రసాద్, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ లావణ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధు, వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎం.జాన్‌పాల్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ఎం.ఎస్. స్వామినాథన్ మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

ఎంఇఒలు, హెచ్‌ఎంలతో రివ్యూ మీటింగ్

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి డివిజన్ పరిధిలోని 18 మండలాలకు సంబంధించిన ఎంఇఒలు, హెడ్ మాస్టర్స్‌లతో శుక్రవారం శ్రీ చైతన్య స్కూలులో కావలి ఎంఇఒలు గోవిందయ్య-1, వెంకటసుబ్బయ్య-2 ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఇఒ గంగాభవాని పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ రఘునాథయ్య, డివిజన్‌లోని అధికారులు, ప్రధానోపాధ్యాయులున్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రజల ఆరోగ్య దృష్ట్యా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపడుతున్నట్లు ఎంపిడిఒ నాగేంద్రబాబు తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అందులో భాగంగా ఇంటింటికీ 30వ తేదీ నుండి వైద్య సిబ్బంది వెళ్లి 7రకాల వైద్య పరీక్షలు చేయనున్నారన్నారు. బీపీ, సుగర్, అవసరమైతే యూరిన్, బ్లడ్ టెస్టులు చేయనున్నారని తెలిపారు. ప్రతి క్యాంపులో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటారని, అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని గణేశ్వరపురంలో శనివారం కందుకూరు సబ్ కలెక్టర్ శోభిత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించే వైద్య శిబిరాలను నిర్వహణ సిబ్బంది బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పద్మజా, ఎంపిడిఒ శ్రీదేవి, మండల వైద్యాధికారి నిలు ఆయేషా, కరిష్మా, సచివాలయ సిబ్బంది, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని 4వ వార్డు పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య పరీక్షలను ఎఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు ఎం.జబీనా, సయ్యద్.మహబూబ్ జాని ఓ బృందంగా ఏర్పడి పరీక్షలు నిర్వహించారు. రెండు రోజులుగా నాలుగోవ వార్డు పరిధిలో నిర్వహించిన పరీక్షల్లో 550 మందికి బిపి, సుగర్, ఇతర వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వచ్చే నెల 12న ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఉందని తెలుపుతూ దానికి సంబంధించిన జగనన్న ఆరోగ్య సురక్ష టోకన్‌లను అందజేశారు.

ప్రజాశక్తి-జలదంకి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం బ్రాహ్మణ కాక సచివాలయం-1లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో గత 20 రోజులుగా వలంటీర్లు, ఎఎన్ఎంలు నిర్వహించిన సర్వే ప్రకారం టోకెన్లు జారీ చేయబడిన పేషెంట్లు, ఎవరైనా సర్వేలో మిగిలిపోయిన సిటిజన్లపై క్యాంపునకు హాజరవ్వచ్చని తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి సిపిఎం నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి 'వంటావార్పు నిరసన' కార్యక్రమం చేపట్టామని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో వంటావార్పు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం, సిపిఐ, సిఐటియు కార్మికులతో కలిసి వంట చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆగస్టులో నిర్వహించిన పాదయాత్రలో భాగంగా మండలంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్యల పరిష్కారంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని తెలిపారు. అందులో ముఖ్యంగా ముదివర్తి - ముదివర్తిపాలెం మధ్య కాజ్‌వే నిర్మాణం రాజకీయ పార్టీల ఎన్నికల హామీలకే పరిమితం అవుతుందన్నారు. ఇప్పటికే సముద్రపు నీరు ముందుకు వచ్చి గ్రామాల్లోని భూగర్భ జలాలు ఉప్పునీటిమయం అవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ఇదే విధంగా కొనసాగితే భూములు పంటలు పండించడానికి కూడా పనికిరాకుండా పోయి తాగునీరు కొని తాగే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గతంలో కాజ్వే నిర్మాణం మొదలు పెడతామని శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు కానీ ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదన్నారు. మళ్లీ 2024 ఎన్నికలలో కూడా రెండు పార్టీలు ఎన్నికల హామీగా కాజ్వే నిర్మాణం మారుతుందని తెలిపారు. అదేవిధంగా మైపాడు బీచ్‌లో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని నెల్లూరు నుండి మైపాడుకు నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. స్మార్ట్ మీటర్ ఆలోచన నిలిపివేయాలని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని, విద్యుత్ సరఫరా బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలన్నారు. గంగపట్నం గ్రామం ఈనాడు కాలనీలోని సైడ్ కాలవలను నిర్మించాలని డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందుకూరుపేట - రావూరు మధ్య లింకు రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని దెబ్బతిన్న పలు లింకు రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా చూడాలని, పై సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, సిపిఎం మండల అధ్యక్షుడు మైపాటి కోటేశ్వరరావు, తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, మండల సిఐటియు అధ్యక్షులు ఎస్.కె.వాహిదాషా, సిపిఐ రైతు సంఘం నాయకులు ఎస్.కె షానూర్, రెండు వేలు, మనోహర్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

వంటా వార్పు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



వరల్డ్ హార్ట్ డే సందర్భంగా

'ఎనెల్' హాస్పిటల్ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఎనెల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా పౌరులకు అవగాహన కల్పించే విధంగా వనంతోపు సెంటర్ నుండి ఎన్‌టిఆర్ పార్క్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తదనంతరం హాస్పిటల్ ఎమ్‌డి నాగేంద్ర కులాలి ఆధ్వర్యంలో గుండె జబ్బులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఏసి సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్, నెల్లూరు నగరానికి చెందిన వివిధ వాకర్స్ అసోసియేషన్లు పాల్గొని జయప్రదం చేశారు. ఛైర్మన్ దశరథ నాగేంద్రప్రసాద్, సూపరింటెండెంట్ ప్రణీత్, సెంటర్ హెడ్ రవికుమార్, ప్రముఖ న్యాయవాది వేలూరు రంగారావు, రమణారావు ముదిరాజ్, బాల సుధాకర్, పలమాల శ్రీహరి రావు, హాస్పిటల్ సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

జిపిఎస్ జిఒ పత్రాలు దగ్ధం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

జిపిఎస్ జిఒ పత్రాలు దగ్ధం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి అమలు చేయాలనుకుంటున్న జిపిఎస్ జిఒ పత్రాలను శుక్రవారం యుటిఎఫ్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని, అధికారంలోకి వచ్చి రద్దు చేయకపోగా సిపిఎస్‌కు శాసనసభలో ఎటువంటి చర్చకు తావివ్వకుండా జిపిఎస్‌ను ఏకపక్షంగా ఆమోదించి అమలు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడమేనని, దానిని నిరసిస్తూ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేశామన్నారు. యుటిఎఫ్ నాయకులు ఆధ్వర్యంలో "సిపిఎస్ వద్దు జిపిఎస్ అసలే వద్దు.. ఒపిఎస్ మాకు ముద్దు" అని నినాదాలు చేశారు. ఒపిఎస్ సాధించేంత వరకు యుటిఎఫ్ పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా, జిల్లా కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి శివప్రసాద్, అనంతసాగరం మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, మర్రిపాడు మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్చరీ జిల్లా జట్టుకు

'శేషు'స్కూల్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అండర్-17 బాయ్స్ కాంపౌండ్ ఆర్చరీ టీమ్ పోటీల ఎంపికల్లో బుజబుజ నెల్లూరులోని శేషు ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విజయశ్రీ రామకృష్ణారెడ్డి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో రాష్ట్రస్థాయిలో జరిగే బాయ్స్ ఆర్చరీ కాంపౌండ్ టీం పోటీల్లో విజయశ్రీ రామకృష్ణారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషు విద్యార్థి విజయ శ్రీ రామకృష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి ఆనాడు చేసిన పాదయాత్రలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించి, ఇచ్చిన హామీలను అమలు చేస్తానని, తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఇచ్చే జీతం కంటే ఎక్కువ ఇస్తానన్న మాటను నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అన్వర్ బాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండలంలోని మూడు సెక్టార్ల అంగన్‌వాడీలతో సమావేశం నిర్వహించిన సమావేశానికి మండల సిఐటియు కార్యదర్శి బత్తల రత్తయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలు పరిష్కారానికి 25న విజయవాడలో చేపట్టిన మహాధర్నాకు అంగన్‌వాడీలను పోనివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో విచక్షణ రహితంగా నిర్బంధానికి గురిచేసిందని దుయ్యబట్టారు. వారిపై లాఠీఛార్జి చేసి, అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకొని పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తాను ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే హామీలను నిలబెట్టుకోలేక అంగన్‌వాడీలను మోసం చేశాడని దుయ్యబట్టారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

అంగన్‌వాడీలతో పెట్టుకుని చంద్రబాబు నాయుడు 10ఏళ్లు అధికారానికి దూరంగా ఉన్నాడని, అదే విధంగా జగన్‌మోహన్ రెడ్డికి కూడా జరుగుతుందన్నారు. వెంటనే అంగన్‌వాడీల యూనియన్ నాయకులతో చర్చలు జరిపి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. అనంతరం మూడు అంగన్‌వాడీ సెక్టార్లకు సంబంధించి నాయకులను ఎన్నుకున్నారు. మర్రిపాడు సెక్టార్ నాయకులుగా లక్ష్మి, ఆదిలక్ష్మి, డిసిపల్లి సెక్టార్ నాయకులుగా వసుంధర, అరుణ, బ్రాహ్మణపల్లి సెక్టార్ నాయకులుగా సులోచన, జయసుధలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు నాగమణి, మర్రిపాడు మండల అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మి, మూడు సెక్టార్ల అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

శిలాఫలకం తొలగించాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని భీమవరపాడు గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన స్థలదాతల శిలాఫలకాన్ని తొలగించాలంటూ మాజీ సర్పంచ్ చాగంటి కృష్ణ, గ్రామస్తులు శుక్రవారం ఎంపిడిఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015లో గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తుల నుండి 17 సెంట్లు పొలాన్ని అంగన్‌వాడీ భవనము పంచాయతీ కార్యాలయం కోసం తీసుకొని పంచాయతీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి అప్పట్లో భవనాలను నిర్మించామన్నారు. 2015లో అప్పటి ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు పంచాయతీ భవనాన్ని జాతికి అంకితం చేశారని తెలిపారు. గ్రామానికి చెందిన విడవలపాటి మాల్యాద్రి, కొల్లి కొండయ్య, విడవలపాటి మాలకొండయ్య, మామిళ్ళపల్లి ఆదెమ్మ, మామిళ్ళపల్లి పేరయ్య, గుది అంజయ్య అనే వారి వద్ద నుండి స్థలాన్ని సేకరించి వారి పేర్లను అప్పట్లో శిలాఫలకంలో ఏర్పాటు చేశామని, అయితే ప్రస్తుతం ఉప సచివాలయాన్ని భీమవరపాడు గ్రామానికి తెచ్చామని చెప్పుకుంటున్న ప్రస్తుత సర్పంచ్ భర్త విడవలపాటి మాల్యాద్రి, తాతలు తండ్రుల పేర్లను స్థలదాతలుగా వేసుకున్నారని ఆ శిలాఫలకం ఏర్పాటు చేశారన్నారు. అయితే వారికి సంబంధించి భవనాలు నిర్మించిన ప్రాంతంలో ఒక్క సెంటు కూడా స్థలం లేదని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి శిలాఫలకాన్ని తొలగించాలని, లేకుంటే గ్రామస్తులంతా ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నాకు సిద్ధం చేసేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన భవనాలపై వైసిపి వాళ్ల తండ్రులు, తాతల పేర్లు వేసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో గ్రామస్తులకు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వాలని కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి పట్టణంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వాల్సిన కొబ్బరి నూనెలు, సబ్బులు, యూనిఫారం, బూట్లు మున్సిపల్ అధికారులు ఇవ్వడం లేదని, ఇవ్వమని అడుగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఇదిగో.. అదుగో.. అని దాటవేత ధోరణతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. పనిముట్లు కూడా ఇవ్వడం లేదని, పుష్కార్టులు దెబ్బతిని సక్రమంగా పనిచేయకుండా ఉన్నప్పటికీ పుష్కార్టులు రిపేరు చేయించకుండా గ్లౌజులు, చీపుర్లు సక్రమంగా ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. డైలీ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు బకాయిలుగా ఉన్నాయని తెలిపారు. ఒకరిద్దరు కార్మికులు కొన్ని ఇబ్బందుల వల్ల ఐదు నిమిషాలు లేటుగా వస్తే మస్టర్ వెయ్యకపోవడం చాలా అన్యాయమన్నారు. ఇలాంటి చర్యలను అధికారులు మానుకోవాలని, కార్మికులు ఎంతో కష్టపడి పనులు చేస్తూ ప్రజారోగ్యాన్ని

ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కాపాడుతున్నారని తెలిపారు. అలాంటి కార్మికులు కొన్ని సందర్భాల్లో ఐదు నిమిషాలు లేటుగా వస్తే మస్టర్ వేయకపోవడం చాలా విచారకరమైన విషయమన్నారు. వారికి అధికారులు ఇవ్వాల్సిన వస్తువులను సక్రమంగా ఇవ్వకుండా పనిముట్లు కూడా ఇవ్వకుండా చేయడం ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నామన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, పి.తిరుపాలు బి.కృష్ణయ్య, యూనియన్ నాయకులు తురక సీనయ్య, ఒంగోలు రమేషు, కె.శివకోటయ్య, పి.జేమ్స్, ఎస్.ఆనందరావు, కె.బాబు, పి.అనిత, చిన్నమ్మ, జి.శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

'ఆయుష్మాన్ భవ ఆరోగ్యమేళా'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అందరి ఆరోగ్యం కోసమే ఆయుష్మాన్ భవ ఆరోగ్యమేళా నిర్వహించినట్లు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇందుకూరుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మేళాలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక వైసిపి నేత గురుపాటి సురేష్ రెడ్డి విచ్చేశారు. కార్యక్ర మంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యులు వెంకట రమణ య్య, వాసు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులున్నారు.

వైసిపి నేతలపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-కోవూరు : టిడిపి ప్రభుత్వ హయాంలో వైసిపి నేతలపై పెట్టిన కేసును శుక్రవారం విజయవాడ కోర్టులో కొట్టివేసినట్లు కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 సంవత్సరాల క్రితం టిడిపి ప్రభుత్వంలో ఆనాడు చేసిన అక్రమాలపై కావలి నియోజకవర్గం జాతీయ రహదారిపై 2014 వైసిపి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డితో పాటు అప్పటి ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తోపాటు 20 మందిపై అక్రమంగా కేసులు నమోదు చేశారని తెలిపారు. సరిలేని కారణంగా అప్పుడు నమోదు చేసిన కేసును శుక్రవారం విజయవాడ కోర్టు కొట్టేసినట్లు తెలిపారు.

'మా నమ్మకం నువ్వే జగన్' విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర వైసిపి ఆదేశాల మేరకు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని ఆత్మకూరు నియోజక వర్గంలో విజయ వంతం చేసేందుకు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పనిచేయాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' అనే నినాదంతో ప్రజలందరితో మమేకం కావాలని సూచించారు. అక్టోబర్ 9వ తేదీ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. 11వ తేదీ నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అందచేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డుల ఆవిష్కరణలు, మన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి సచివాలయం పరిధిలో పార్టీ మండల అధ్యక్షుడితోపాటు ప్రజాప్రతి నిధులు, నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచిం చారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాలకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. సచివాలయ కన్వీనర్ల నేతృత్వంలో గృహ సారథులు ఇంటింటికి ప్రచార కార్యక్రమాలను 100 శాతం నిర్వహించేలా చూడాలన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో రోజుకు 10 నుంచి 15 గృహాలను సందర్శించే విధంగా చూడాలని తెలిపారు. ప్రచారానికి అవసరమైన సామాగ్రిని అందజేస్తా మన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలనే లక్ష్యంతో అందరం సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని సూచించారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

మస్టర్లపై పూర్తి బాధ్యత

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉపాధి కూలీల హాజరు సంతకాలు వారి నగదు బాధ్యత మస్టర్ల పూర్తి బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్ లదేనని ఎపిడి సుజాత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకంగా జవాబుదారీతనంగా ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. నిర్ధేశించిన కొలతల ప్రకారం కూలీలతో పనులు చేయించాలని, అదేవిధంగా రోజువారి వేతనం రూ.272 తగ్గకుండా పనులు చేయించాలన్నారు. 2024 లేబర్ బడ్జెట్ సిద్ధం చేసుకోవాలని ఆదేశించి గ్రామసభల ద్వారా అనుమతులు తీసుకొని పనులు ఎంపిక చేయాలని సూచించారు. కొత్తగా ఎంపిక చేసిన పనుల ఎస్టిమేట్లను జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ఎస్‌సి ఎస్‌టి కులాల వారికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ సంవత్సరానికి 150రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. అనంతరం వైసిపి మండల అధ్యక్షులు సిఎం ఓబుల్ రెడ్డి తన బృందంతో జిల్లా డ్రామా అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసి మండల సమస్యలు వివరించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఈసీ బి.శ్రీనివాసులు, ఎపిఒ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఎపిడిని సన్మానిస్తున్న నాయకులు

పలుచోట్ల టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు మండల కేంద్రమైన చేజర్లలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. చేజర్లలోని బస్టాండ్ నుంచి రిలే నిరాహార దీక్ష వేదిక వరకు ఈ ర్యాలీ సాగింది. మార్గం మధ్యలో ఎన్‌టిఆర్, అంబేద్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ర్యాలీ ముగించుకుని రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సక్రమంగా జరిగిందని తెలిపారు. వెంకటగిరి ఎంఎల్ఎ, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గతంలో నిరసనలు అందరికీ ఆమోదయోగ్యమైన పంచాయతీ బస్టాండు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వాళ్లమని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో పార్టీ నాయకుల, అభిమానుల స్థలాల్లో నిర్వహించుకోవాల్సి వస్తుంద న్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు అందడం లేదన్నారు. అయితే పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వెంటనే వచ్చేస్తున్నాయన్నారు. పెద్ద కాంట్రాక్టర్లు పార్టీ వైపు చూస్తారు కాబట్టి వారికి తొందరగా బిల్లులు మంజూరవుతున్నాయని తెలిపారు. వెంకటగిరి మాజీ ఎంఎల్ఎ కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారన్నారు. దానికి సాక్షాలు గానీ, ఎఫ్ఐఆర్ గానీ లేదన్నారు. మాజీ ఎంపి పనబాక లక్ష్మి మాట్లాడుతూ వైసిపి నాయకులు దొంగ ఓట్లను చేర్చడం, టిడిపి సానుభూతిపరుల ఓట్లను తీసేయడం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంఎల్ఎ పాశం సునీల్ కుమార్, చెంచలబాబు యాదవ్, ఆనం రంగమయూర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, చేజర్ల మండల టిడిపి సీనియర్ నాయకులు రావి లక్ష్మీ నర్సారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, వేలూరు కేశవ చౌదరి, మోదేపల్లి నవకృష్ణ చౌదరి, రావి పెంచలరెడ్డి, మోదేపల్లి పెంచలనాయుడు, అచ్చాల నారాయణరెడ్డి, చీర్ల వెంకటేశ్వర్ రెడ్డి, చెట్ల వెంకటయ్య, ఆముదం భగవాన్ రెడ్డి, గుత్తా హజరత్ నాయుడు, కొన్ని వెంకటేశ్వర్లు, గొర్ల పెంచల నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-కావలి : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద టిడిపి కుటుంబ సభ్యులతో శుక్రవారం 16వ రోజు రిలే నిరాహార దీక్షలు ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. పేద ప్రజలను అంధకారంలోకి నెట్టిన ఏకైక ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వమని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు దర్గా బాబు, సుబ్రహ్మణ్యం, వికలాంగుల జాతీయ నాయకులు మండవ వెంకట్రావు, నాయకులు మన్నవ రవిచంద్ర, బొట్లగుంట శ్రీహరి నాయుడు, మంచాల ప్రసాద్, షేక్. ఖాదర్ బాషా, తటవర్తి వాసు, దేవకుమార్, జ్యోతి బాబు రావు, ఆవుల రామకృష్ణ, చవల రామకృష్ణ, గుత్తికొండ కిషోర్ బాబు, రఫీ, కోసూరు అశ్విని, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండి స్తూ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అగ్రభాగాన నడువగా భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాయం నుండి బయల్దేరి ఎన్.టి.ఆర్. విగ్రహం వద్దకు చేరుకొని పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి బయల్దేరి, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ మీదుగా బిపిఎస్ సెంటర్, అక్కడ నుండి వెంకటేశ్వర థియేటర్ సెంటర్‌కు, అక్కడి నుండి కలుగోళమ్మపేట వరకు ర్యాలీ సాగింది. టిడిపికి చెందిన అతిరథ, మహారథులు పోలిశెట్టి, చంద్రశేఖర్, బొమ్మిరెడ్డి సురేంద్ర, గుండ్లపల్లి శివాజీ, మోగిలి కల్లయ్య, దేవకుమార్, బొట్లగుంట శ్రీహరినాయుడు మాలేపాటి నాగేశ్వరరావు, కటకం రాము, పల్లపు కుమార్, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.